

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం, 05 అక్టోబర్ 2024

పేజీలు: 04

## గ్రామాల్ని పచ్చదనం పరిశుభ్రతగా ఉంచాలి

### ఎంపీడీవో నరేష్

లింగంపేట్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్




మండలంలోని గ్రామాలన్నిటిని పచ్చదనం పరిశుభ్రతగా ఉంచాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ కార్యదర్శిలకు సూచించారు. ఆయన శుక్రవారం డ్రై డే ఫ్రైడే పురస్కరించుకొని లింగంపేట్, మెంగారం గ్రామాల్ని సందర్శించి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల చుట్టు గుంతలు లేకుండా చూసుకుంటూ డ్రమ్ములు, నీటి కుళాయిల్లో నీటి నిల్వలను ఉంచుకోకుండా జాగ్రత్త పడాలని గ్రామస్తులకు తెలిపారు. వీరి వెంట ఎంపీఓ మలహరి, ఈవో శ్రావణ్ కుమార్, పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.

## న్యాయం చేయాలంటూ బాధితుల ధర్నా

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 04



తమకు న్యాయం చేయాలంటూ బాధితులు నీలా పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాను చేపట్టారు. శుక్రవారం కార్యాలయం ఎదుట గ్రామానికి చెందిన పలువురు బాధితులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాను చేపట్టి, వారు మాట్లాడుతూ., గతంలోని పంచాయతీ కార్యదర్శి తమ పట్టా ప్లాట్లను మరొకరికి రాసి ఇచ్చారని అన్నారు. నీలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పక్కన గల సర్వే నెంబర్ 737 /%జూ%2లో గల 20, 21 రెండు ప్లాట్లను షేక్ బషీర్ అనే వ్యక్తి కొనుగోలు చేయగా, అమ్మినటువంటి వ్యక్తి కొనుగోలుదారునికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది అన్నారు. షేక్ బషీర్ తన ప్లాట్లులో పంట సాగు చేస్తుండగా, మరో వ్యక్తి వచ్చి ప్లాటు తనదంటూ అడ్డుకోవటం జరిగిందని తెలిపాడు. బషీర్ ప్రమేయం లేకుండా పంచాయతీ కార్యదర్శి అదే ప్లాట్లను మరొకరి పేరుమీద ఆన్లైన్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో చాలామంది వద్ద డబ్బులు తీసుకున్నట్లు అభియోగం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి, తమకు న్యాయం చేసి బాధితులను కాపాడాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బాధితులు బషీర్, సద్దాం, అలీమ్, రవిదాస్, గౌతమ్, గౌస్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రాణం...

- కష్టపడి పని చేసిన వారిని పార్టీ ఆదుకుంటుంది
- బీసీల కులగణనని రాహుల్ గాంధీ నెత్తిన పెట్టుకున్నారు.
- సన్మాన సభలో పిసిసి మహేష్ కుమార్ గౌడ్





నిజామాబాద్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు చేసిన పుణ్యం, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పక లభిస్తుందని పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన అనంతరం మొదటిసారి నిజామాబాద్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత ర్యాలీ, సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణ, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, గ్రామీణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సమాచార, ప్రచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంత్ రావు, రాష్ట్ర ఇన్చార్జి దీపదాస్ మున్షీ, మాజీ ఎంపీ మధుయాష్ కి గౌడ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ., రాజకీయ ప్రయాణంలో తమ తల్లిదండ్రులు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, రాజకీయాల్లో తనకిచ్చినటువంటి బాధ్యతలను పదవి కాపాడుకుంటూ పదవి న్యాయం చేశానన్నారు. ఎమ్మెల్యే కావాలని కోరిక ఉండేదని, చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా పోటీ చేశానని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో కష్టపడి పని చేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు తప్పకుండా వస్తాయని చెప్పడానికి నేనే నిదర్శనమని అన్నారు. 38ఏళ్లలో లాభాలకంటే, నష్టాలు ఎక్కువ చూసానని, భగవంతుడు అన్నీ కలిపి వడ్డీతో సహా ఈరోజు రాష్ట్ర కమిటీ అధ్యక్ష పదవి ఇచ్చాడన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు తన జీవితం ధన్యమైందని అన్నారు. నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు ధనాగారమని, ఈరోజు వెనుకబడ్డ ప్రాంతంగా మారిందని దీనికి బిజెపి, టీఆర్ఎస్ పార్టీలే కారణమని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడుగా జిల్లాపై ప్రత్యేక దృష్టి ఉంచాలని మంత్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం లోపంలేని జిల్లా నిజామాబాద్ జిల్లా అన్నారు. ఎంపీ గా గంగారెడ్డి, మధు యాష్కీ గౌడ్ ఉన్నప్పుడు పాస్ పార్ట్ కేంద్రం తెచ్చుకున్నామని గుర్తు చేశారు. ఇకపై అదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పీసీసీ

2

# కేటీఆర్ కు మతిభ్రమించి మాట్లాడుతున్నాడు.

### మంత్రి తుమ్మల

భిక్కనూర్

అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతిభ్రమించిందని, ఆయన స్థాయికి మించి రాష్ట్ర మహిళలను కించపరుస్తున్నాడని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని, ముఖ్యంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని, రుణమాఫీ విషయంలో కొన్ని టెక్నికల్ సమస్యలు వచ్చినందున కొందరి రైతులకు రుణమాఫీ జరగలేదని, త్వరలోనే వారికి రుణమాఫీ చేయడం జరుగు తుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు ప్రభుత్వం త్వరలో నిధులు విడుదల చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రాణం...

( మొదటి పేజీ తరువాయి )





కార్యవర్గంలో ఎస్సీ, ఎస్టీ లకు ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆసియా ఖండంలోఅద్భుతమైన ఫ్యాక్టరీగా ఉండేదని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందుకు పుష్కలంగా పరిశ్రమంలో ఉన్న జిల్లా నిజామాబాద్ గా పేర్కొన్నారు. పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇకపై నిజామాబాద్ జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి 300 కోట్లు మంజూరు అయ్యేలా చేసి 21ప్యాకెజి పూర్తి చేసుకుంటామని మంత్రులను కోరారు. విద్యాపరంగా నిజామాబాద్ జిల్లాల ఒకే మెడికల్ కళాశాల ఉందని, ప్రభుత్వపరంగా ఇంకొక మెడికల్ కళాశాల రావాలసిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరి సేవలు పక్కన పెట్టరు ఎవరి సేవలు ఎక్కడ వాడుకోవాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసన్నారు. రాజీవ్ గాంధీతో చిన్నప్పుడు ఫోటో దిగానని, ఆ కుటుంబంతో ఇంతటి అనుబంధం ఏర్పడుతుందని ఊహల్లో కూడా అనుకోలేదు అన్నారు. గాంధీ కుటుంబం త్యాగాలకు కుటుంబమని, కుటుంబంలో మేమంతా సభ్యులం అన్నారు. 2014లో మోడీ ఏ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారో గుర్తుకు తెచ్చుకోవాలని, దేవుళ్ళ పేరిట రాజకీయాలు చేస్తున్న పార్టీ బిజెపిగా ఆరోపించారు. 1983లో ఆవిర్భవించిన బిజెపికి కొన్ని వేల సంవత్సరాల శ్రీరాముడికి ఏం సంబంధం ఏంటని, దేవుడు అందరివాడన్నారు. బీసీల కులగణనని రాహుల్ గాంధీ నెత్తిన పెట్టుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకి కాంగ్రెస్ పార్టీలో సముచితా స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మండల మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హమ్దాన్, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఇరవత్రి అనిల్, నగర అధ్యక్షులు కేశవేణు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా మావురం శ్రీకాంత్ కి మరోసారి పూర్తి బాధ్యతలు.

### రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్ కుమార్ యాదవ్

**బాన్సువాడ, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్** : తెలంగాణ స్టూడెంట్ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా మావురం శ్రీకాంత్ కి మరోసారి పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థి తెలంగాణ ఉద్యమ నాయకుడు ఓయూ జేఏసీ నేత భారీ అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ., ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, వసతి గృహలలో విద్యార్థులు ఎదుర్కొంటున్నా సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు విద్యార్థులతో ఏటువంటి






సమస్యలు వున్నా మీకు నేనుననంటూ, అలాగే జిల్లా విద్యాధికారులతో కలిసి వసతి గృహలలో వున్నా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సోషల్ కాజ్ తో పని చేస్తు అతి తక్కువ సమయంలోనే ఉమ్మడి జిల్లా లో తను స్థాపించినటువంటి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ సంఘం పేరు నిలబెట్టినందుకు మరోసారి తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా పూర్తి బాధ్యతలు శ్రీకాంత్ కి ఇస్తూ తెలంగాణ రాష్ట్ర తెలంగాణ స్టూడెంట్ పరిషత్ అధ్యక్షులు భారీ అశోక్ కుమార్ యాదవ్ శ్రీకాంత్ను అభినందించడం జరిగింది.

## కాలకృత్యలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి యువకుడు మృతి

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్** : ఎల్లారెడ్డి మండలంలోని కొక్కొండ గ్రామానికి చెందిన కమ్మరి చింటూ గురువారం మధ్యాహ్నం బహిర్భూమికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి,తిరిగి సాయంత్రం 6 గంటలకు వరకి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులందరూ గ్రామ పరిసర ప్రాంతాలలో, బంధువుల దగ్గర వెతికిన కనబడక పోయేసరికి శుక్రవారం ఉదయం ఏడు గంటలకు మృతుడి తండ్రి కమ్మరి యాదగిరి గ్రామ శివారులో వెతుకుతుండగా శుక్రవారం 10 గంటలకు



గ్రామ శివారులో గల మేకల వారి కుంటలో తేలుతూ కనిపించడంతో అతడిని ఒడ్డుకు తీసుకురాగా చనిపోయి ఉన్నాడు. మృతుడు బహిర్గుమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఈతరాక కుంటలో పడి మరణించినాడని మృతుడు తండ్రి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా ఎస్ఐ బొజ్జా మహేష్ కేసు నమోదు చేసి శవాన్ని పోస్టు మాస్టమ్ కొరకు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మాజీ ఎంపిపి కుటుంబాన్ని పరామర్శించిన సునీల్ కుమార్

**మోర్తాడ్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్.**



మండలంలోని దొన్కల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి కల్లెడ చిన్నయ్య తల్లి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులు అధైర్యాపడవద్దని, పోయిన వారు తిరిగి రాలేరన్నారు. మాతృమూర్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. ఈ పరామర్శ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సునీల్, దొన్పాల్ గ్రామ మాజీ సర్పంచ్ దేవన్న, సీనియర్ నాయకులు ముత్యాల రాములు, శ్రీను, వై శ్రీ గంగారెడ్డి, సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీకొని ప్రమాదంలో ఒకరు మృతి

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 4**





మాచారెడ్డి మండలంలోని కాకులగుట్ట తాండకు చెందిన బాణావత్ హనుమా అనే వ్యక్తి బండి పైన పని నిమిత్తం మాచ రెడ్డి నుండి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కాకుల గుట్ట తండా బస్టాండ్ వద్ద తన మోటార్ సైకిల్ చూసుకోకుండా అతి జాగ్రత్తగా నడుపుతూ కాకుల గుట్ట తండా నుండి మాచరెడ్డికి వస్తున్నటువంటి మోటార్ సైకిల్ యూ టర్న్ చూసుకోకుండా ఢీకొట్టగా తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా రాత్రి 11 గంటలకు మృతి చెందినట్లు తన భార్య బానవత్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు.

## వైకుంఠధామంను పరిశీలించిన ప్రత్యేక అధికారిణి.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్.**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామ పంచాయతీ కి చెందిన వైకుంఠధామాన్ని, డంపింగ్ యార్డును శుక్రవారం మండల ప్రత్యేక అధికారిణి వెంకటలక్ష్మి స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారితో కలిసి పరిశీలించారు. వైకుఠ ధాంలో పేరుకు పోయిన పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది చేపట్టగా అట్టి పనులను ఆమే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ., వైకుంఠధామన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు మొలిస్తే వెంటనే పరిశుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందిని ఆమే ఆదేశించారు. డంపింగ్ యార్డులో పోసిన చెత్తతో ఎరువులను తయారుచేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఈవీఎం, వివి పాడ్స్ గోదాముని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 04**

ఈ.వీ.ఏం వివిపాట్ గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ.వీ.ఎం, వివి ప్యాట్ నిల్వ చేసిన గోదామును శుక్రవారం రోజున కలెక్టర్ పరిశీలించారు. ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు మదన్ లాల్ జాదవ్ (ఆమ్ ఆద్మీ పార్టీ), ఆర్.సంతోష్ రెడ్డి (బి.జె.పి), కాసీమ్ అలీ (టీ.డి.పి) ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ బాయి, డిప్యూటీ తహసీల్దార్లు ఎన్.అనీల్, బి. ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.



# దసరా కానుకగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు

- అసెంబ్లీ సెగ్మెంట్ కు 4వేల ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి పొంగులేటి రెడ్డి వెల్లడి.
- మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖతో కలిసి జిల్లా ప్రగతిపై సమీక్ష
- ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా పరిరక్షించాలని అధికారులకు ఆదేశం





**నిజామాబాద్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను విజయదశమి కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను జిల్లా ఇంచార్జి మంత్రి పర్యవేక్షణలో నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికకు త్వరలోనే ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనుందని అన్నారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, శానిటేషన్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, పనుల కోసం అవసరమైన నిధులను కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్న అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా రెండుమూడు నెలల్లో పూర్తి చేయాలని గడువు విధించారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే నిరుపేదల రాజ్యం అని స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి, అర్హులైన వారికి తొలి విడతగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రభుత్వం త్వరలోనే 3500 నుండి 4000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనుందని ప్రకటించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు - భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ శుక్రవారం సమీక్ష జరిపారు. ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల ప్రగతి, ఎల్.ఆర్.ఎస్, విద్య, వైద్యారోగ్య శాఖల పనితీరు, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ సర్వే తదితర అంశాల అమలు తీరు గురించి కలెక్టర్ మంత్రుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఒక్కో అంశం వారీగా వివరాలను అడిగి తెలుసుకుంటూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ధరణి దరఖాస్తులను పరిష్కరించే విషయంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపడం ప్రశంసనీయమన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి కూడా ఇదే తరహాలో చొరవ చూపుతూ వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ కారణంగా రైతులు అభద్రతా భావానికి గురి కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి ఆక్షేపించారు. ధరణి ఇబ్బందులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని సంప్రదించి, మేధావులు, నిపుణుల అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని సమగ్రంగా నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ నెలాఖరులోపు అమలులోకి రానున్న నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం యావత్ దేశానికే ఆదర్శంగా నిలువబోతోందని అన్నారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నందున, పనితీరు మెరుగుపరుచుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని హితవు పలికారు. విద్య, వైద్య శాఖల్లో సమస్యల పరిష్కారానికి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తరపున తక్షణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో వైద్యుల ఖాళీలను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆలోపు కాంట్రాక్టు పద్ధతిన డాక్టర్లను నియమించుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. కబ్జాలకు పాల్పడిన వారు ఏ స్థాయిలో ఉన్నా సరే, వారి నుండి సర్కారు భూములను స్వాధీనం చేసుకుని వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి ప్రత్యేక గుర్తింపు కార్డు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం పైలెట్ సర్వే నిర్వహిస్తోందని తెలిపారు. వచ్చే జనవరి నెల నుండి రేషన్ షాపుల ద్వారా అందించనున్న సన్న బియ్యం పంపిణీతో పాటు, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రూ. 500 లకు వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి అన్ని పథకాలకు భవిష్యత్తులో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రామాణికంగా నిలుస్తుందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని పరిష్కరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అందరికి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రూపొందించబడిన డిజిటల్ కార్డులను అందించడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, అదనపు కలెక్టర్లు అంకిత్, ఎస్.కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ దండోరా సంఘ సభ్యులు.

**ఎడపల్లి, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్** : నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు ఎడపల్లి మండలం జాన్కంపేట్ వద్ద ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ మరియు జగ్జీవన్ రామ్ దండోరా సంఘం జాన్కంపేట్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది ,ఈ సందర్భంగా జాన్కంపేట్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ చేత పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అదే సమయంలో జానకంపేట్ బాబు జగ్జీవన్ రామ్ మాదిగ దండోరా సంఘ సభ్యులు కూడా శాలువాగప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డల్లా సురేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల సాంఘిక సంక్షేమ మరియు ఎస్సీ ఎస్టీ విభాగంలో సమీక్ష సమావేశం విచ్చేసినటువంటి చైర్మన్ కు ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా కమిటీ తరపున వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ దృష్టికి నిజామాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి వివరిస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వర త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డల్లా సురేష్ మాదిగ, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి పానుగంటి సాయిలు మాదిగ, ఎడపల్లి మండల ఎంఆర్పిఎస్ నాయకులు తాడెం సాయిలు, నగునూరి రాజశేఖర్, అలికే సుధాకర్ తోపాటు జాన్కంపేట్ గ్రామ దండోరా సంఘం అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు గద్ద సాయిలు,కుర్త లక్ష్మణ్, కుర్తలింగం, సదా పెద్ద సాయిలు, ఎంబ పెద్ద గంగారం, తదితర మాదిగ కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.



## టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్వర్ గౌడ్ సన్మాన కార్యక్రమానికి వెళ్లిన పోచారం కాంగ్రెస్ నేతలు.

**ఎడపల్లి, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

టిపిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్వర్ గౌడ్ బాధ్యతలు స్వీకరించి, మొట్టమొదటిసారిగా నిజామాబాద్ జిల్లా పాత కలెక్టర్ గ్రౌండ్ నందు జరిగే సభకు, సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన్న సందర్భంగా ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిరడి రవికుమార్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలము లోని పోచారం కాంగ్రెస్ నేతలు నిజామాబాద్ కు తరలి వెళ్లారు. నిజామాబాద్ సభకు వెళ్లిన వారి లో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నిరడి రవికుమార్,పోచారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, అక్టోబర్ 04 :** రాష్ట్ర ముఖ్యమంత్రి తీరును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పక్షాన సామాజిక ఉద్యమ ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్న తీరును నిర్వహిస్తూ ఈ నెల 9న కామారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీకి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, ఎంఎస్పి, ఎంఎంఎస్ నాయకులు అందరూ తప్పక రావలెనని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తిగాడు లక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కత్తి పద్మారావు, జిల్లా సీనియర్ నాయకులు గురుగళ్ళ బాలరాజు, బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ జి సాయికుమార్, పాల్వంచ మండల అధ్యక్షుడు భూమేష్, ఫరిదపేట గ్రామ అధ్యక్షులు దేవల లక్ష్మణ్, సలహాదారులు బుజ్జిగాని రవీందర్, భవానిపేట స్వామి, మాచారెడ్డి మండల అధ్యక్షుడు రమేష్, రామారెడ్డి మహిళా అధ్యక్షురాలు లావణ్య శైలజ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డిలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు.

## రెండవ రోజు గాయత్రి దేవి దర్శనం.

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు శుక్ర వారం గాయత్రి దేవి గా దర్శనం పట్టణ కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో చైతన్య యూత్, హిందూ యువ సేన, పెద్ద మజీద్ వద్ద దుర్గా వాహిని సేవాసమితి వారి ఆధ్వర్యంలో వేద పండితులచే ఆయా విధుల్లో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ చేసి పూజలు నిర్వహించారు, కొలువైన దుర్గామాత కేంద్రాల వద్ద విద్యుత్‌దీప కాంతులతో అలంకరించారు. రెండవ రోజు శుక్రవారం గాయత్రి దేవి గా అమ్మవారు అవతారంలో దర్శనమిచ్చింది. కొలువుదీరిన గాయత్రి దేవికి మహిళలు యువతులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు యువకులు నియమ నిష్ఠలతో అమ్మవారి వద్ద కంకణ ధారణ చేసిన యువకులు, పిల్లలు అమ్మవారి దీక్షలో వుండి పూజల్లో పాల్గొన్నారు. నవరాత్రులలో రెండవ రోజు 108 గాయత్రి పఠణం, మూడవరోజు హోమం, అన్నదానం, నాల్గోవ రోజు లలిత సహస్ర పారాయణం, ఐదవ రోజు పుష్పార్చన మహా భజన కార్యక్రమం, ఆరవరోజు కుంకుమార్చన, ఏడవ రోజు అక్షరాభ్యాసం, ఎనిమిదవ రోజు పుస్తకాలు, పలకల పంపిణీ, నిరాజన అర్చన, తొమ్మిదవ రోజు దిపోత్సవం, పదవ రోజు ఉద్వాసన పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దుర్గామాత నిర్వాహకులు తెలిపారు, కార్యక్రమంలో యువకులు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

**భిక్కనూర్, అక్టోబర్ 4 సూర్యా మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక పోరుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా సొంత జిల్లా అయిన నిజామాబాద్ కు వెళుతుండగా బిక్కనూరు మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ౹% అతి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నట్లు చెప్పారు. 90శాతం సీట్లు సాధించే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు పోవాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అందే విధంగా ప్రచారం చేయాలని చెప్పారు.పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ శ్రేణులు సిద్ధమై విజయం దిశగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు. పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని చెప్పారు.నంతరం బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ౹% ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి ముందుకు సాగుతుందని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ యూసుఫ్ అలీ, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఇలియాస్, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, జిల్లా ఎన్నారై సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి,డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పాత రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకన్నగారి బాగారెడ్డి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి.

**సదాశివనగర్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

నూతన మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సూచించారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని అశోక్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్ మోహన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్ ముఖ్య అతిథులుగా హాజరై సభ్యులతో ప్రమాణం స్వీకారం చేయించారు. కమిటీ చైర్మన్‌గా మాలోత్ సంగ్యానాయక్, వైస్ చైర్మన్‌గా జక్కుల రాజారెడ్డి, డైరెక్టర్లుగా సాయవ్వ, దత్తురావు, అశోక్ రావు, సురేష్, బాలరాజు, హన్మాండ్లు, సత్యనారాయణ, సాయగౌడ్, రాహుఫ్, సాయిరెడ్డి, ప్రేమ్ దాస్, శ్రవణ్ కుమార్, గంగాధర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ముందుకుసాగాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త తగ్గిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. సదాశివనగర్ మండలంలోని రైతులు లాభాధాయకరమైన పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. పంటలు కోతలకు వస్తున్న సమయం కావున రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ కోరారు. ఋణమాపీ విషయంలో రైతులు ఆందోళన చెందావద్దని ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యానాయక్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డు పరిధిలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు లింగాగౌడ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు భాగయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సంపత్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మిపతి, సోసైటీ చైర్మెన్ సదాశివారెడ్డి, మాజీ కోప్షన్ సభ్యుడు ఇర్షాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్యాంరావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



# వన్యప్రాణి సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన.

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

వన్యప్రాణి సంరక్షణ పైన, అటవి సంరక్షణ గూర్చి స్థానిక మండల కేంద్రం లోని సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం మండల ఫారెస్టు రేంజ్ అధికారి వాసుదేవ్ అవగాహన కల్పించారు. 70వ వన్యప్రాణి సప్త కార్య క్రమంలో భాగంగా అటవీ శాఖ అధికారులు మండలం లోని తాండూర్ గ్రామం వద్ద అటవి ప్రాంతానికి జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి వెళ్లి వారికి అవగాహన కల్పించారు. వన్యప్రాణి సంరక్షణ గురించి, అటవీ సంరక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. చెట్లను నరికితే వాటివల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి వాసుదేవ్, అటవి శాఖ బీట్ అధికారులు లవన్ గౌడ్, నవీన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

**సదాశివనగర్, అక్టోబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండలంలోని ఉత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అక్కడక్కడ టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో నిరంతరం పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు రోగాల బారిన పడకుండా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని వైద్యులకు సూచించారు. అనంతరం వజ్జేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఏపీఓ మధు, ఆస్పత్రి సిబ్బంది, అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

